# CHIEF MINISTER'S OFFICE
# GOVERNMENT OF TELANGANA

**Press Note:** **Dt.09 .08.2014.**

హైదరాబాద్ శాంతి భద్రతల పర్యవేక్షణ బాధ్యతలను గవర్నర్ కు అప్పగించాలన్న కేంద్ర హెూం శాఖ ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం తోసిపుచ్చింది. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సూచనల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ శనివారం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. గవర్నర్ కు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలన్న సూచనలను అమలు చేయలేమని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లు సెక్షన్ 8(3)లో... రాష్ట్ర మంత్రి మండలి సూచనల ప్రకారమే గవర్నర్ విధులు నిర్వహించాలని స్పష్టంగా పేర్కొన్నారని లేఖలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గుర్తు చేశారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వ సూచనలు తాము పాటించలేమని లేఖలో స్పష్టం చేశారు.

CPRO TO CM